
# కన్కల్ ప్రభుత్వ పాఠశాలను సందర్శించిన ఎంఈఓ, డీఈఓ

**విద్యా ప్రమాణాల మెరుగుదలపై సమీక్ష ప్రభుత్వ బడులే పేద, మధ్యతరగతి పిల్లల భవిష్యత్తుకు బలమైన పునాది : పుల్గం దామోదర్ రెడ్డి,**











**తాడ్వాయి, జూన్ 24 (మహాప్రభ):** ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా ప్రమాణాలను మరింత మెరుగుపరచడంతో పాటు విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడమే లక్ష్యంగా అధికారులు ప్రత్యేక దృష్టి సారిస్తున్నారు. ఇందులో భాగంగా తాడ్వాయి మండలం కన్కల్ గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలను బుధవారం ఎంఈఓ రామస్వామి, డీఈఓ మల్లికార్జున్ తదితర అధికారులు సందర్శించి, పాఠశాల పనితీరును సమగ్రంగా పరిశీలించారు. ఈ కార్యక్రమంలో పీఆర్టీయూ రాష్ట్ర అధ్యక్షుడు పుల్గం దామోదర్ రెడ్డి పాల్గొన్నారు. పాఠశాల సందర్శనలో భాగంగా అధికారులు తరగతి గదులను పరిశీలించి ఉపాధ్యాయులు విద్యార్థులకు అందిస్తున్న బోధనా విధానం, విద్యార్థుల అభ్యసన సామర్థ్యం, హాజరు శాతం, పాఠశాల పరిసరాల పరిశుభ్రత, అందుబాటులో ఉన్న మౌలిక వసతులను పరిశీలించారు. విద్యార్థులతో మాట్లాడి వారి చదువుపై ఆసక్తి, నేర్చుకునే విధానాన్ని తెలుసుకున్నారు. అలాగే ప్రభుత్వం అమలు చేస్తున్న మధ్యాహ్న భోజన పథకం అమలు తీరును, వంటశాల నిర్వహణను పరిశీలించిన అధికారులు విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. పాఠశాలల్లో విద్యతో పాటు క్రమశిక్షణ, సృజనాత్మకత, సామాజిక బాధ్యత పెంపొందించే విధంగా ఉపాధ్యాయులు కృషి చేయాలని తెలిపారు. ఈ సందర్భంగా పీఆర్టీయూ రాష్ట్ర అధ్యక్షుడు పుల్గం దామోదర్ రెడ్డి, మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలలు కేవలం చదువు చెప్పే కేంద్రాలు మాత్రమే కాకుండా గ్రామీణ ప్రాంత విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దే వేదికలుగా మారుతున్నాయని అన్నారు. 'ప్రైవేట్ పాఠశాలల్లో అధిక ఫీజులు చెల్లించినప్పుడే మంచి విద్య లభిస్తుందనే భావన మారాలి. ప్రభుత్వ పాఠశాలల్లో అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులతో పాటు ఉచిత పాఠ్యపుస్తకాలు, యూనిఫామ్‌లు, మధ్యాహ్న భోజనం వంటి ఎన్నో సౌకర్యాలు అందుబాటులో ఉన్నాయి. తల్లిదండ్రులు ప్రభుత్వ బడులపై నమ్మకం ఉంచాలి" అని ఆయన పేర్కొన్నారు. ప్రతి గ్రామంలో ప్రభుత్వ పాఠశాలలను అభివృద్ధి చేసుకోవడం గ్రామ ప్రజలు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులందరి బాధ్యత అని అన్నారు. విద్యార్థుల సంఖ్య పెంచడంతో పాటు పాఠశాలలను మరింత మెరుగైన స్థాయికి తీసుకెళ్లేందుకు అందరూ కలిసి పనిచేయాలని పిలుపునిచ్చారు. కన్కల్ ప్రభుత్వ పాఠశాలలో విద్యా వాతావరణం, మౌలిక వసతుల అభివృద్ధికి గ్రామ సర్పంచ్ మైలారం రవీందర్ రెడ్డి చేస్తున్న కృషిని అధికారులు, గ్రామస్థులు అభినందించారు. అనంతరం ఎంఈఓ రామస్వామి, డీఈఓ మల్లికార్జున్, పీఆర్టీయూ రాష్ట్ర అధ్యక్షుడు పుల్గం దామోదర్ రెడ్డి, సర్పంచ్ మైలారం రవీందర్ రెడ్డిలను గ్రామస్థులు, పాఠశాల సిబ్బంది ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక ప్రధానోపాధ్యాయుడు భాను ప్రకాష్, ప్రీ ప్రైమరీ ప్రధానోపాధ్యాయురాలు ఆశాజ్యోతి, ఉప సర్పంచ్ చాకలి మహేష్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పుల్గం సాయి రెడ్డి, వార్డు సభ్యులు, ఉపాధ్యాయులు, పాఠశాల సిబ్బంది, విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

– ప్రభుత్వ బడి బలోపేతమే గ్రామీణ విద్యాభివృద్ధికి మార్గం అని పలువురు అభిప్రాయపడ్డారు.


## గిరిజనుల అభ్యున్నతికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉంది

**- దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్**



**దేవరకొండ జూన్ 24( మహాప్రభ )** గిరిజనులు, ఎరుకలు, యానాదులకు కాంగ్రెస్ ప్రభుత్వం ఎస్టీ రిజర్వేషన్లు కల్పించి 50 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా చేపట్టనున్న బస్సు యాత్రకు రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డిగిరిజన ఎమ్మెల్యేల బృందం కలిసి ఆహ్వానించింది. ఈ కార్యక్రమంలో దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బాలు నాయక్ మాట్లాడుతూ, గిరిజనులు, ఎరుకలు, యానాదుల సామాజిక, ఆర్థిక, విద్యా అభివృద్ధికి కాంగ్రెస్ పార్టీ చారిత్రాత్మక నిర్ణయాలు తీసుకుందని పేర్కొన్నారు. ఎస్టీ రిజర్వేషన్ల ద్వారా వేలాది మంది గిరిజన యువతకు విద్య, ఉద్యోగ, రాజకీయ రంగాల్లో అవకాశాలు లభించాయని తెలిపారు. రిజర్వేషన్లు అమలులోకి వచ్చి 50 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా నిర్వహిస్తున్న బస్సు యాత్ర ద్వారా గిరిజన సమాజ చరిత్ర, వారి హక్కులు, సంక్షేమ పథకాలపై ప్రజల్లో మరింత అవగాహన కల్పించడమే లక్ష్యమని అన్నారు. గిరిజనుల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతోందని, భవిష్యత్తులో కూడా గిరిజనుల అభ్యున్నతికి కాంగ్రెస్ ప్రభుత్వం అంకితభావంతో పనిచేస్తుందని ఎమ్మెల్యే లినేనావత్ బాలు నాయక్ లి పేర్కొన్నారు. ఈ బస్సు యాత్రను విజయవంతం చేయాలని గిరిజన ప్రజలకు పిలుపునిచ్చారు.

## దేవరకొండ పట్టణంలోని 9 వార్డ్ హనుమాన్ నగర్ కౌన్సిలర్స్ ముత్యాల రవికుమార్ యాదవ్.



**దేవరకొండ డివిజన్ జూన్ 24( మహాప్రభ** దేవరకొండ హనుమాన్ నగర్ 9వ వార్డులో పనులను చేపడుతున్న కౌన్సిలర్ వెంట ఉండి ఆయన ఆధ్వర్యంలో రోడ్ల పెరిగి చెట్లను తొలగించి మరియు పరిశుభ్రం చేయించారు. ఈ కార్యక్రమం లో మున్సిపల్ సిబ్బందితో చర్యలు చేపట్టారువారి వెంట శానిటరీ ఇన్స్పెక్టర్, సిబ్బంది, గుండాల వెంకట్ యాదవ్ వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఎంఎస్ఎస్ఓ ఆర్గనైజేషన్ ద్వారా సొంత నిధులతో ల ఎమ్మెల్యే మైనం పల్లి రోహిత్ రావ్ బోరు మోటార్లు పంపిణీ



**రామాయంపేట జూన్ 24 మహాప్రభ** రామాయంపేట మండలం. కాట్రియాల గ్రామంలో శాసనసభ్యులు మైనంపల్లి రోహిత్ రావ్ పర్యటించారు. ఎంఎస్ఎస్ఓ ఆర్గనైజేషన్ ద్వారా సొంత నిధులతో ఏర్పాటుచేసిన బోరు మోటార్లను ప్రారంభించి గ్రామ ప్రజల దాహార్తి తీర్చే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. అనంతరం గ్రామంలో నిర్మించిన ఇందిరమ్మ ఇండ్ల ను లబ్ధిదారులకు అందజేశారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే రోహిత్ రావు మాట్లాడుతూ.. కాట్రియల్ గ్రామానికి ఎంజిఎన్ఆర్ఇజిఎస్ నిధుల ద్వారా కమ్యూనిటీ ఎస్సీ కమ్యూనిటీ హాల్ మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. గ్రామ అభివృద్ధి తన లక్ష్యమని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్, ఉప సర్పంచ్ వార్డు సభ్యులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు

## దంతన్‌పల్లి పాఠశాల విద్యార్థులకు స్టీల్ వాటర్ బాటిళ్ల పంపిణీ





**శివ్వంపేట జూన్ 24(మహాప్రభ):** శివ్వంపేట మండలంలోని దంతన్‌పల్లి గ్రామ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థుల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. పాఠశాల హెడ్‌మాస్టర్ సత్యం, ఉపాధ్యాయురాలు కవిత మరియు గ్రామస్థుల ఆధ్వర్యంలో సిరి సీడ్స్ డైరెక్టర్ రాకేష్ రెడ్డి విద్యార్థులకు 50 స్టీల్ వాటర్ బాటిళ్లను పంపిణీ చేశారు. ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించి, విద్యార్థుల్లో ఆరోగ్యకరమైన అలవాట్లను పెంపొందించాలనే ఉద్దేశంతో ఈ స్టీల్ బాటిళ్లను అందజేసినట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులు, ఉపాధ్యాయులు మరియు గ్రామస్థులు రాకేష్ రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో పాల్గొన్న వారు మాట్లాడుతూ, ఇలాంటి సేవా కార్యక్రమాలు విద్యార్థుల ఆరోగ్య పరిరక్షణకు తోడ్పడటమే కాకుండా పర్యావరణ పరిరక్షణకు కూడా ఉపయోగపడతాయని పేర్కొన్నారు. ఈ సందర్భంగా సిరి సీడ్స్ సంస్థకు మరియు రాకేష్ రెడ్డికి గ్రామస్థులు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.

## బొడ్రాయి ప్రతిష్ఠా మహోత్సవంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే రమావత్ రవీంద్ర కుమార్



**దేవరకొండ జూన్ 24( మహాప్రభ )** చందంపేట మండలం తేల్దేవరపల్లి గ్రామంలో బొడ్రాయి ప్రతిష్ట మహోత్సవం కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు,మాజీ దేవరకొండ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే రమావత్ రవీంద్ర కుమార్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..... ప్రతి ఒక్కరూ భక్తి భావాన్ని పెంపొందించుకోవాలని ఆయన అన్నారు. దైవ చింతనతో మానసిక ప్రశాంతత లభిస్తుంది అని ఆయన అన్నారు. అనంతరం గ్రామస్తులు మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ ముత్యాల సర్వయ్య,కేతావత్ శంకర్ నాయక్, ఉప సర్పంచ్ గణేష్, తరి గోవర్ధన్, వడత్య బాలు , పల్లా లోహిత్ రెడ్డి, జగన్ చారి,తదితరులు పాల్గొన్నారు. దేవరకొండ పట్టణంలోని 9 వార్డ్ హనుమాన్ నగర్ కౌన్సిలర్స్ ముత్యాల రవికుమార్ యాదవ్. దేవరకొండ డివిజన్ జూన్ 24( మహాప్రభ ) దేవరకొండ హనుమాన్ నగర్ 9వ వార్డులో పనులను చేపడుతున్న కౌన్సిలర్ వెంట ఉండి ఆయన ఆధ్వర్యంలో రోడ్ల పెరిగి చెట్లను తొలగించి మరియు పరిశుభ్రం చేయించారు. ఈ కార్యక్రమం లో మున్సిపల్ సిబ్బందితో చర్యలు చేపట్టారువారి వెంట శానిటరీ ఇన్స్పెక్టర్, సిబ్బంది, గుండాల వెంకట్ యాదవ్ వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు

## విద్యుత్ షాక్ తో బర్రె మృతి



**గాంధారి, జూన్ 24 (మహా ప్రభ)** గాంధారి మండలం గుర్జాల్ గ్రామంలో రాత్రి కురిసిన వర్షానికి మంగళవారం శివావ్వ, పోషవ్వ గుర్జాల్ గ్రామానికి చెందిన ఎస్-ఎస్-19 పొలంలో గల విద్యుత్ వ్యవసాయ బోరు బావికి వెళ్లే కరెంటు కనెక్షన్ కు సంబంధించిన విద్యుత్ స్తంభాలు బుధవారం ఉదయం స్తంభం విరిగిపోయి పడిపోవడం వలన ఆ సమయంలో అటువైపు చిటికె కిష్టయ్య, సంబంధించిన గేదె బర్రె విద్యుత్ షాక్కు గురై గురి అయి చనిపోవడం జరిగిందని విద్యుత్ లైన్ మెన్ మౌలానా తెలిపారు.

